# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 02 మే 2026


## గాలివానకు నేలరాలిన మామిడికాయలు



గాలివానకు నేలరాలిన మామిడికాయలు

**లక్కిరెడ్డిపల్లి మే 01, ప్రభాతవార్త**

మండలంలో గురువారం రాత్రి గాలి వాన బీభత్సానికి ఆరా కొరకాసిన మామిడి కాయలు నేలపాలయ్యాయి బి ఎర్రగుడి కోలపేట చెంచర్లపల్లి దప్పేపల్లి వీరారెడ్డి గారి పల్లి గ్రామాలలో గాలివానకు మామిడికాయలు నేలరాలి అందులో ఏదాది అరె త్వరగా కాసిన మామిడి కాయలు గాలివానకు నేలపాలయ్యాయి ఈ ఏడాది కేవలం 25 శాతం కూడా మామిడి కాయలు కాయడం లేదు దీంతో రైతు దిగులుగా ఉన్న సమయంలో గాలివాన వైపరీత్యాలు రైతుల నట్టేట ముంచేసింది ప్రభుత్వం ఎలాగైనా ఆదుకోవాలని మామిడి రైతులు కోరారు

## ఆశ్రమం వీధిలో పెన్షన్ పంపిణీ

– లబ్ధిదారులకు నగదు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేలు, మే 1, ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆశ్రమం వీధిలో శుక్రవారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సహాయం అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవలకు అందుతున్న పెన్షన్లు వారి జీవనానికి భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి లబ్ధిదారునికి సేవలు మెరుగైన రీతిలో చర్యలు కొనసాగుతున్నాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను కూడా తెలుసుకుని సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు వెంగళరెడ్డి, నరసింహనాయుడు, తు డిమెల్ల వెంకటసుబ్బయ్య, సింగ సాని విజయ్ కుమార్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి

# రెండు కళ్ళతో సుపరిపాలన

**లక్కిరెడ్డిపల్లి మండలంలో సుమారు కోటి ముప్పై లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం....**

**70 లక్షల విలువల గల అగ్నిమాపక నూతన వాహనం ప్రారంభం**

**అర్హులైన వారికి త్వరలో నూతన ఎన్టీఆర్ పెన్షన్‌లు**

**కూటమి పాలనలో రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటివరకు**

**150 కోట్లతో వివద రకాల అభివృద్ధి పనులు పూర్తి చేశాం.**

**మన ప్రభుత్వంలో జరిగే అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని నేతలకు పిలుపు**

**ఏపీ రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మంటుపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి మే 0 1 ప్రభాతవార్త :**

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళతో రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు సూపరిపాలన అందిస్తున్నట్లు ఏపీ రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలంలోని కోటి 30 లక్షలతో సిసి రోడ్ల తో పాటు 70 లక్షల విలువగల నూతన అగ్నిమాపక వాహనాన్ని జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ రెడ్డి, స్థానిక మండల అధ్యక్షులు యనమల మదనమోహన్, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్, యా దవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, పోలిరెడ్డి సుబ్బారెడ్డి, గంగమ్మ ఆలయం చైర్మన్ వెంకటేశ్వర్లు, రాయచోటి అగ్నిమాపక అధికారులు గుణశేఖర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి,సిబ్బందితో కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సీమలు అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో గత 25 ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్నటువంటి గ్రామాలలో కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపించామన్నారు మండలంలో నెల కొన్నటువంటి ప్రతి సమస్యను కూడా సానుకూలంగా స్పందించేలా అధికారులకు ఆదేశించామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. వెలిగల్లు జలాశయం ద్వారా చెరువుల నుండి భూగర్భ జలాలు పెంపొందడంతో పాటు రైతు సోదరులుకు కావలసిన సాగునీరు అందజేశామన్నారు. జలజీవన్ మిష న్ పథకం ద్వారా ప్రతి ఇంటికి పోదాయ కనెక్షన్ ఇచ్చే కార్యక్రమం త్వరగా పూర్తిచేసేలా అధికారులకు గుత్తేదారులకు సూచించామన్నారు. అగ్ని ప్రమాదాలు ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక అధికా రులు సిబ్బంది వాళ్లు అందించే సేవలు ఎలా కట్టలేనివని ఆయన అన్నారు. ఈరోజు నూతన వాహనం మంజూరు కావడం చాలా అదృ ష్టంగా భావిస్తున్నామన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితుల్లో వారు ఎటు వంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా సేవలు అందించడం అమో ఘమన్నారు. రాష్ట్ర కార్మిక సోదరు లందరికీ ఆయన మేడే శుభాకాం క్షలు తెలియజేశారు. ప్రమాదాల సమయంలో ఉపయోగపడే అగ్నిమా పక పరికరాలను అగ్నిమాపక అధికారులు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వివరించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకటో తేదీ వస్తానే ఒక పండగ వాతావరణంలో పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నేతలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. లక్షలాది మందికి వివిధ రకాలు వెంచర్లు అందజేసి సీఎం చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకు లాగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మన ప్రభుత్వంలో ప్రజలకు అందించే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత మీదేనని ఆయన నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళ నాయకులు అధికారులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు మోర్యా రెడ్డి ల ఆధ్వర్యంలో మండలంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నట్లు మండల అధ్యక్షులు యనమల మదనమోహన్ తోపాటు పలువురు టిడిపి నేతలు, ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నార ఈ కార్యక్రమంలో వెంకట్రామరాజు మైనార్టీ నాయకులు అరిపుల్ల, జెకె టైలర మండల అధికారులు తాసిల్దార్ క్రాంతికుమార్ ఎండిఓ రెడ్డయ్య విద్యుత్ శాఖ ఏఈ హరిప్ర సాద్ తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు



## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, మే 01, ప్రభాతవార్త:**

మండలంలోని పడమటికొన గ్రామం బోరెడ్డి గారి పల్లెలో శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామల ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, రేషన్ వంటి అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విన్న మంత్రి , సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ

### ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**కె.వి.పల్లి, మే 1 ప్రభాతవార్త:**

మండలంలోని వగళ్ల గ్రామం నారమాకులపల్లిలో పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ అందజేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లను ఇంటి వద్దకే అందిస్తున్నాం. పేదలకు అండగా నిలవడమే మా ప్రభుత్వ లక్ష్యం. పెన్షన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని" అన్నారు. "నారమాకులపల్లిలో 100 పెన్షన్ల పంపిణీ పూర్తి చేశాం. ఒక్క లబ్ధిదారుడు కూడా మిగలకుండా అందరికీ అందేలా చూస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### నాయకులు సూర్యనారాయణ డిమాండ్

**వైవీయూ, మే 01, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో సిపిఎస్ రద్దు విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఆ వాగ్దానాన్ని నెరవేర్చాలని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ అన్నారు. కడపలో మహాసంకల్ప గర్జన వాజ్ పేయి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పీఠం ఎక్కకముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం తక్షణమే నిలబెట్టుకోవాలని, సీపీఎస్ (దిశిలీ) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (వీశిలీ) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కడప నగరంలో "సీపీఎస్ రద్దు మహాసంకల్ప గర్జన" కార్యక్రమం హోరెత్తింది. ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ఉద్యోగులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. నగరంలోని వాజ్ పేయి సర్కిల్ నుండి కొత్త కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య నేతల ప్రసంగాల ముఖ్యాంశాలు: ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీపీఎస్ రద్దు చేయాలి – కె.ఆర్. సూర్యనారాయణ: ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తాత్సారం చేయడం తగదన్నారు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే తక్షణమే సీపీఎస్ రద్దుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఓట్ల బదిలీలో ఉద్యోగుల పాత్ర మరువద్దు – బాజీ పఠాన్: రాష్ట్ర అధ్యక్షులు ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, బాజీ పఠాన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ సంఘాలు నియోజకవర్గాల వారీగా కృషి చేసి ఓట్లను మళ్లించాయని గుర్తు చేశారు. అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా కాలయాపన చేయడం ఉద్యోగులను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరచేతిలో వైకుంఠం చూపారు – కరిమి రాజేశ్వర రావు, ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఎన్నికల ప్రచారంలో కమ్మని మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. బకాయిల చెల్లింపులో ప్రభుత్వం విఫలం – రమేష్ కుమార్, ఏపీజిఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. రమేష్ కుమార్ మాట్లాడుతూ.. పెండింగ్ బకాయిలు, పీఆర్సీ డీఏలు, సరెండర్ లీవుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇది క్షమించరాని నేరమని మండిపడ్డారు. మాట తప్పడం పాలకులకు ఆనవాయితీగా మారింది – ఎస్.ఆర్. వెంకట జనార్దన్ రెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, ఏపీ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్. గత ప్రభుత్వం వారం రోజుల్లో రద్దు చేస్తామని ఐదేళ్లు గడిపేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో పయనించడం శోచనీయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఓ పి ఎస్ అనేది న్యాయబద్ధమైన డిమాండ్: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రఘురామ నాయుడు. పాత పెన్షన్ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి యొక్క చట్టబద్ధమైన హక్కు అని దాన్ని ఏ ప్రభుత్వము హరించలేదని గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రఘురామ నాయుడు పేర్కొన్నారు. పాల్గొన్న నేతలు: రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ చిర్ల కిరణ్ ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలేల రామాంజనేయులు, రాష్ట్ర గ్రీవెన్స్ రెడ్రీసెల్ కమిటీ చైర్మన్ రామ్ భూపాల్ రెడ్డి , రామ నరసింహ , కడప జిల్లా అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. హరేంద్ర, లతో పాటు గుంటూరు, సత్యసాయి, నంద్యాల, అనంతపురం, నెల్లూరు, అల్లూరి సీతారామరాజు, కడప జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు భారీ సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

### :లబ్ధిదారుల ఇంటికే వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన రితేష్ రెడ్డి



**బద్వేలు, మే 1, ప్రభాతవార్త**

కూటమి అంటే సంక్షేమమని ,కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలంలోని నాగలకుంట గ్రామానికి చెందిన పోతుగంటి పీరయ్యకు రూ.35,000, ముసల్‌రెడ్డి పల్లెకు చెందిన బత్తుల శ్రీనివాసులకు రూ.30,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి స్వయంగా నివాసాలకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమం కోసం కృషి చేయడం తన లక్ష్యమని రితేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి వేగవంతమైన ప్రత్యేక చర్యలు

### పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లి, మే 1 ప్రభాతవార్త :**

జిల్లా అభివృద్ధికి దృఢమైన ప్రణాళిక,వేగవంతమైన చర్యల అమలు లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, భూసంబంధిత అంశాలు, సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, పరిశ్రమలు, అభివృద్ధి, మౌలిక వసతులు తదితర అంశాలపై విస్తృత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరును సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల లక్ష్యం సాధించిన ప్రగతిని సమీక్షించారు. రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి, 22ఎ ఫైళ్లు, డాటెడ్ ల్యాండ్ కేసులు, ప్రత్యేక కేటగిరీ ఎఫ్‌ఎల్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. భూ రికార్డుల డిజిటైజేషన్ పూర్తి చేసి పారదర్శకతను పెంచాలని, ప్రభుత్వ భూముల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మదనపల్లి సమీపంలోని లేఅవుట్‌లలో ఖాళీ స్థలాలను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రభుత్వ భూములపై



కేఎంఎల్ ఫైళ్ల సిద్ధతను పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి పనులకు సంబంధించిన పెండింగ్ చెల్లింపులను త్వరగా విడుదల చేసి పనులు వేగవంతం చేయాలని, సోలార్ పార్క్, పిఎం కుసుమ్ పథకాల భూసంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల పరంగా హెచ్‌ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ, ఉప కాలువల భూసేకరణ, చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయాలని, శ్రీనివాస పురం, అడవిపల్లి రిజర్వాయర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఇతర సాగునీటి ప్రాజెక్టులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధి కోసం మైనింగ్ లీజుల ఎన్ఓసి లను త్వరగా క్లియర్ చేయాలని, వాటర్ గ్రిడ్ పనులకు అవసరమైన బ్లాస్టింగ్ అనుమతులను సమయానికి మంజూరు చేయాలని చెప్పారు. ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. టమోటా మార్కెట్ యార్డ్ మార్పిడి, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ డిపిఆర్ సిద్ధత, పీలేరు ఆర్డిఓ కార్యాలయం మరియు ఇతర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయా శాఖలను క్లెయిమ్ చేయని డిపాజిట్ల బదిలీ ప్రక్రియ, బ్యాలెన్స్ కౌంటర్ అఫిడవిట్స్, ఆటోమేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజా సానుకూల అవగాహన సంతృప్తి స్థాయి పెరగాలిరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలి. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సేవలపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం సంతృప్తస్థాయి పెరిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే పెండింగ్ అంశాలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మే1 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఈరోజు అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేట మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ఐడీఎఫ్ ప్రోగ్రాం కింద రైతులకు వ్యవసాయ పని ముట్లు పంపిణీచేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్స హించడం ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని, ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. రైతులకు అవస రమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ఇలాంటి పథకాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాయచోటి మండల రూరల్ అధ్యక్షుడు గండికోట సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జయంతి వేడుకలకు ముస్తాబైన అన్నమయ్య థీమ్ పార్క్

**నేటి నుంచి శ్రీతాళ్లపాక అన్నమయ్య 618వ జయంతి ఉత్సవాలు**
**నేడే తాళ్లపాక ధ్యాన మందిరంలో శ్రీవారి కళ్యాణం**



**రాజంపేట, మే1 ప్రభాతవార్త**
తొలి తెలుగు వాగ్గేయకారునిగా తన సంకీర్తనలతో శ్రీవారి వైభవాన్ని విశ్వ వ్యాప్తం చేసిన పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 618వ జయంతి ఉత్సవాలు నేటి నుండి 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య థీమ్ పార్క్ వద్ద, తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరంలలో జయంతి కార్యక్రమాలను నిర్వహించను న్నారు. తాళ్లపాకలోని ధ్యానమందిరంలో మే 2వ తేదీన ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, స్థానిక కళాకారులచే సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీవారి కల్యాణం కన్నుల పండుగగా జరుగనుంది. ఇందులో భాగంగా మే 2 నుండి 8వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు గాత్ర సంగీతం, హరికథ, నృత్య, నాటక ప్రదర్శన కార్యక్రమాలు జరుగనున్నాయి. బోయినపల్లిలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద మే 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్ సేవ జరుగనుంది. అదేవిధంగా మే 2 నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు సంగీత, వాద్య, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.

# వడదెబ్బతో మృతి చెందిన నరసింహులు

**మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే వినతి**



**రాజంపేట, మే1 ప్రభాతవార్త**
ఎండలు ముదిరే కొద్ది వడదెబ్బ సమస్యలు ఎక్కువవుతున్నాయి. రాజంపేట మండలం చెర్లోపల్లి కు చెందిన పొన్నపల్లి నరసింహులు (53) అనే వ్యక్తి గురువారం వడదెబ్బతో కుప్పకూలి చనిపోయాడు. ఇతను సైకిల్ పెట్ డబ్బా పెట్టుకుని ఐస్ విక్రయించుకుని జీవనం సాగించేవాడు. అదే విధంగా గురువారం పుల్లైసు తీసుకుని రాజంపేట నుంచి పెనమలూరు మండలం చక్రం పేటకు విక్రయించుకుంటూ వెళ్లాడు. అక్కడ మధ్యాహ్నం ఉన్నట్లుండి కుప్పకూలి కూలిపోయాడు. అతడిని ఆసుపత్రికి తరలించడానికి స్థానికులు ప్రయత్నించారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. నరసింహులు మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించారు. నరసింహులుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. అంత ముందుగా రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పా ఎల్లారెడ్డిలు నరసింహులు మృతదేహం వద్ద నివాళులర్పించి వారి బంధువులకు సంతాపం తెలియజేశారు. ప్రభుత్వపరంగా ఆయన కుటుంబానికి సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు.

# మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం యుటిఎఫ్ నేతలు



**బద్వేల్ అర్బన్ ,మే 1 ప్రభాతవార్త :**
ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణతో పాటు ఊరి బడులను కాపాడుకోవడానికి మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె. సుధాకర్ పేర్కొన్నారు. మేడే సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం యుటిఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా విద్యారంగాన్ని బలహీనపరచే చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కన్వీనర్ శివప్రసాద్, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ క్రిస్టఫర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని, యుటిఎఫ్ మండల నాయకులు దేవానందం, కంచిరెడ్డి, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి ముంగిటే ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి**



**యర్రగుంట్ల మే 1, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యర్రగుంట్ల మండల పరిధిలో గల కలమల్ల నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. అనంతరం రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఆవరణంలో మేడే సందర్భంగా తెలుగు నాడు యూనియన్ నాయకులు ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగురవేశారు అనంతరం స్వీట్లను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన సీఐ విశ్వనాధ్ రెడ్డి



**యర్రగుంట్ల మే 1, ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సమ్మర్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడతాయని యర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం యర్రగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో సమర్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేసవి సెలవులు వృథా చేయకుండా చదువుతో పాటు కళలు నేర్చుకునేందుకు ఈ క్యాంపు ఎంతగానో ఉపయోగకరమన్నారు. అనంతరం తన వంతు సహాయంగా రూ.5 వేలు సమ్మర్ క్యాంప్ నిర్వాహకులకు అందజేశారు. ఆయనతోపాటు పాఠశాలలోని ఉపాధ్యాయులు రూ.2 వేలు, వాకర్స్ రూ.10 వేలు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గురు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రబాబు రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ చంద్రకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో మోడల్ స్కూల్ ,కేజీబీవీ అవసరం లోకేష్ దృష్టికి

**ప్రజాదర్బార్‌లో జగన్‌రాజుకు వినతి**



**రాజంపేట, మే1 ప్రభాతవార్త**
మండలంలో లక్షా 80 వేల జనాభా ఉన్న ఉందని, పేద మధ్యతరగతి విద్యార్థులకు రాజంపేట మండలంలో మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేత సిద్ధారపు రామ్మోహన్ ప్రజా దర్బార్లో టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజును కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత రాజంపేట చుట్టుపక్కల ఉన్నటువంటి పుల్లంపేట ,పెనగలూరు స్కూళ్లు తిరుపతి జిల్లాలో కలవడం జరిగిందని , దీనివల్ల రాజంపేట చుట్టుపక్కల పేద విద్యార్థులకు, నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం కలుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు.అందుకు స్పందించిన జగన్ మోహన్ రాజు ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డిస్టిక్ తీసుకుపోయి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు,వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చమర్తి తెలిపారు.అంతకుముందు భూ సమస్యలు, వీటితో పాటు పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, సామాజిక పెన్షన్లు,ఇండ్ల స్థలాలు, తాగునీటి ఇబ్బందులపై వినతులు అందాయన్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత రాజంపేట చుట్టుపక్కల ఉన్నటువంటి పుల్లంపేట ,పెనగలూరు స్కూళ్లు తిరుపతి జిల్లాలో కలవడం జరిగిందని, దీనివల్ల రాజంపేట చుట్టుపక్కల పేద విద్యార్థులకు, నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం కలుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు అందరూ ఆలయ, మండల క్లస్టర్ ఇన్చార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్ నాయుడు,దాసరి కళాధర్, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పార్టీ శ్రేణులతో పార్టీ బలోపేతంపై చమర్తి సమీస్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై మున్సిపల్ పార్టీ నేతలతో జగన్ మోహన్ రాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గత వైకాపా ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారీగా సమస్యలపై చర్చించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, రాష్ట్ర ప్రత్యేక డైరెక్టర్ ప్రతాపరాజు, పట్టణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్ కుమార్, టి.సంజీవరావు,తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లో సత్తా చాటిన రాజంపేట ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు

**మన్నూరు హైస్కూల్ బాలికకు 589, బాలికల హై స్కూల్ బాలికకు 586**



**రాజంపేట, మే 1 ప్రభాతవార్త**
రాజంపేట పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు ప్రైవేటుకు దీటుగా అత్యధిక మార్కులు సాధించారు. మన్నూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని షేక్ సోమియా 589 మార్కులు సాధించి హై స్కూల్ చరిత్రలోనే రికార్డు సృష్టించారు. అలాగే బాలికల హైస్కూల్ విద్యార్థిని ఎస్.అఫ్రిన్ 586 మార్కులు సాధించి బాలికల హైస్కూల్‌లో ఇంతవరకు సాధించని మార్కులు పొందారు. దీంతో రెండు హైస్కూలలో ఉపాధ్యాయుల బృందంలో సంతోషం వ్యక్తం చేశారు.బాలికలను పిలిపించి అభినందన సభ ఏర్పాటు చేసి వారిని అభినందించారు. మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా ఎస్.సనా 580మార్కులు, ఐ జాహ్నవి 573 మార్కులు సాధించారు. దీంతో కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధ్యాయ బృందం హెచ్ఎం పరిమళ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బి. లక్ష్మీ మృజ్ఞాపిక 572, ఎస్ నైలాఫిరదోస్ 567 మార్కులు సాధించారు. 500 పైబడి 25 మంది విద్యా ర్థినులకు మార్కులు సాధించారు. విద్యార్థులను హెచ్ఎం కే.జయలక్ష్మి మేడమ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రాజంపేటలో ఘనంగా మే డే వేడుకలు



**రాజంపేట,మే1 ప్రభాతవార్త**
రాజంపేటలో 140 ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. నిర్మాణ రంగ కార్మికులు రాజంపేట కలెక్టర్ ఆఫీస్ దగ్గర నుంచి ర్యాలీగా వచ్చి పాత బస్టాండ్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ లోగల కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏఐటియుసి నాగ సుబ్బారెడ్డి చేతులమీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిఎంసి కళ్యాణ మండపంలో సామస్కృతిక కార్యక్రమాలు మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, నవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్రయ్య, వేముల నరసింహ ,మహమ్మద్ హుస్సేన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో భర్త పింఛన్ భార్యకు బదిలీ

**తొండూరు మే 01 ప్రభాతవార్త :**
తొండూరుమండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది సత్వర సేవలు అందించారు. గ్రామానికి చెందిన వెన్నుపూస అశ్వర్థ రెడ్డి వృద్ధుడు ఇటీవల మరణించగా,ఆయన పేరుపై వస్తున్న వృద్ధాప్య పింఛన్‌ను వెంటనే భార్య వెన్నపూస పుల్లమ్మ పేరుపైకి బదిలీ చేసి వితంతు పింఛన్‌గా మంజూరు చేశారు. శుక్రవారం 1వ తేదీ కావడంతో సచివాలయ సిబ్బంది సదరు వితంతు మహిళ ఇంటికి స్వయంగా వెళ్లి బయోమెట్రిక్ ద్వారా ..4,000 నగదు పింఛన్ అందజేశారు. భర్త మరణించిన బాధలో ఉన్న ఆ మహిళకు నెలలో పింఛన్ అందడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మే ఒకటి సెలవు దినము అయినప్పటికీ సచివాలయ సిబ్బంది తో కూటమి ప్రభుత్వము వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా మండలంలోని అన్ని గ్రామాలలో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఘనంగా మే డే వేడుకలు



**నందలూరు, మే 1 ప్రభాతవార్త:**
గ్రామ పరిశుభ్రతకు అహర్నిశలు శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల సేవలు ప్రశంసనీయం అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డిపల్లిలో కార్మికులను సన్మానించి స్వీట్లు, శీతల పానీయాలు పంపిణీ చేశారు.కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజ ఆరోగ్యానికి పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారి సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో రాచూరి మురళి, వీరబల్లి జయకుమార్ రెడ్డి, పఠాన్ మెహార్ ఖాన్, యంబలూరు నరసింహ శెట్టి, మండెం నాగేంద్ర, కొండిశెట్టి సుదర్శన్ తదితరులు పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## డివిజనల్ ఇంజనీర్‌గా రామకృష్ణ నాయక్ బాధ్యతలు స్వీకరణ

**కేవీ పల్లె, మే 1 ప్రభాతవార్త:**
డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం రామక్రిష్ణ నాయక్ ని శుక్రవారం సన్మానిస్తున్నటువంటి కె.వి.పల్లి ఎఇ శుభ్రత్, పీలేరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శివప్రసాద్ రాజు, రాము, బాలాజీ నాయక్, మనోజ్, అమృత మరియు దివ్యతేజ. అలాగే పీలేరు, కలికిరి, కె.వి పల్లి, కలకడ, వాయల్పాడు, గుర్రంకొండ ఏఈలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అభినందించారు.



# సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సంబేపల్లి మే 1 ప్రభాతవార్త.**
సంబేపల్లి మండలంలో వెలిసిన శ్రీ దేవరాయ నల్ల గంగమ్మ తల్లి జాతరలో శుక్రవారం తిరుపతి సంకల్ప సూపర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ప్రథమ చికిత్స కేంద్రాన్ని నిర్వహించడం జరిగింది జాతరకు వచ్చిన ప్రజలందరూ సంకల్ప హాస్పిటల్ వారి ఉచిత వైద్య సేవల్ని వందల మంది సద్వినియోగం చేసుకున్నారు వచ్చిన వారందరికీ ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది.అంతే కాకుండా జాతరకు వచ్చిన ప్రజలందరికీ సంకల్ప హాస్పిటల్ యజమాన్యం వారు ఉచితంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ నాగు మాట్లాడుతూ మా హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య సేవలు మరియు అన్ని రకాల శస్త్ర చికిత్సలు అత్యధిక పద్ధతిలో చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంకల్ప హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ బండ్ల సోమేశ్వర్ జనరల్ మేనేజర్ ఆసిఫ్ మార్కెటింగ్ నాగూర్ ఖాదర్ వలీ ఆసిఫ్ భాష హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలి

**జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి పి.రాము**



**పీలేరు మే 1 ప్రభాతవార్త:**
ఆర్టీసీ ఉద్యోగులు విధి నిర్వహణలో ఒత్తిడికి గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగ ధ్యానం సాధన చేయాలని అన్నమయ్య జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి పి.రాము అన్నారు. శుక్రవారం పీలేరు ఆర్టీసీ డిపో కార్యాలయం వద్ద ఉద్యోగులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఆర్టీసీలో 50 ఏళ్లకే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని దీనికి కారణం దుర అలవాట్లే అన్నారు. ఎక్కడపడితే అక్కడ ఆహారం తీసుకోకుండా ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ఒత్తిళ్లు ఉన్నప్పుడు వాటిని దూరం చేసేందుకు ధ్యానం చేయడం శ్రేయస్కరం అన్నారు. కండక్టర్లు బస్సుల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉన్నప్పుడు సమన్వయంతో నవ్వుతూ ప్రయాణికులతో మాట్లాడాలని అనవసరంగా ఘర్షణ లు పెట్టుకోరాదన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డాక్టర్ ప్రతిభ, పీలేరు ఆర్టీసీ డిఎం రోషన్, సిఐ ధనంజయులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలలో చేతివాటం

**పట్టించుకోని మెప్మా అధికారులు**



**మదనపల్లి మే 1 ప్రభాతవార్త :**
డ్వాక్రా మహిళా సంఘాలలో జరుగుతున్న ఆర్థిక అరాచకాల పైన సోమవారం జిల్లా కలెక్టర్ ను కలుస్తామంటున్న సిపిఐ నాయకులు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో సంతోషిమాత మహిళా గ్రూపులో లక్ష్మీదేవి అను సభ్యురాలు తన వ్యాపార అవసరాల కోసం గత రెండు సంవత్సరాలుగా పొదుపులో లక్ష రూపాయలు అప్పు కావాలని సంఘం లీడర్లను తరచూ అడుగుతూవున్నా, గ్రూపు లీడర్లు ఏమాత్రం పట్టించుకోకుండా,లీడర్ల అవసరాల కోసం లక్షల రూపాయలు సంఘంలో ఉన్న సభ్యులు సంతకాలను ఫోర్జరీ చేసి పొదుపు అకౌంట్ నుండి తీసుకుంటున్నారని,చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటు జీవనం గడుపుతున్నారో,అలాంటి మహిళలు తమ ఆర్థిక అభివృద్ధి కోసం సంఘాల్లో అప్పులు అడిగితే వారిని రకరకాలుగా ఇబ్బంది పెట్టడం,గ్రూపు నుండి తొలగిస్తామని బెదిరించి,భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఈ విషయాన్ని గతంలో పలుమార్లు మెప్మా అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు ఏమి పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా మెప్మా అధికారులు స్పందించి లక్ష్మీదేవమ్మ సమస్య పరిష్కారం చేయకపోతే,ఈ విషయం పైన సోమవారం బాధ్యతరాలుతో సిపిఐ నాయకులు కలసి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గారిని కలవబోతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రెడ్డి శేఖర్,పట్టణ కార్యదర్శి మాద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయండి

**ఎంపీడీవో యం.వి. ప్రసాద్**



**తంబళ్లపల్లె మే1 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలంలో వేసవి తాపం దృశ్య సామాజిక పెన్షన్ల పంపిణీ లో సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో ఎం వి ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇందులో భాగంగా మండలంలోని పలు పంచాయతీలలో ఆయన తోపాటు అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేపట్టారు. ఈ పెంచర్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల తో పాటు అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

**పదవ తరగతిలో మండల ఫస్ట్ వచ్చిన జగదీశ్వర్ రెడ్డిని అభినందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి.**



**గాలివీడు. మే 01, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరు కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో నూలువీడు లోని శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థి జగదీశ్వర్ రెడ్డి మండల ఫస్ట్ రావడం జరిగింది. ఈ విద్యార్థినీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఇంటర్మీడియట్లో కూడా మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని ఆ లక్ష సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. పట్టుదల కృషి ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని తెలిపారు. పదవ తరగతిలో అత్యధిక మార్పులు వచ్చిన విద్యార్థులు అందరికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూలు కుంట మాజీ సర్పంచ్ పార్థసారధి రెడ్డి, టిడిపి నాయకులు నాగేశ్వరరావు వీరాంజనేయులు, వెంకట శివారెడ్డి, విద్యార్థి తండ్రి గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టియుసిసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**ఎడ్యుకేషన్ మే 1 ప్రభాతవార్త :**
ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు కడప నగరంలోని ఓంశాంతి నగర్‌లో ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో టియుసిసి జెండాను టియుసిసి నాయకులు శేఖర్ జెండాను ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయాలని కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిసి నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్ బాలు అఖిల్ అంజి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లు రద్దు కై పోరాడుదాం**



**ముద్దనూరు,మే 01, ప్రభాతవార్త:**
కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కై పోరాడుదాం అని డివైఎఫ్ఐ కడప జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.140వ మేడేను పురస్కరించుకొని ముద్దనూరు మండల కేంద్రం నందు శుక్రవారం నాడు పాత బస్టాండ్ సెంటర్‌లో ఆటో స్టాండ్ వద్ద సిఐటియూ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని గంటల కోసం ప్రాణాలను అర్పించి పోరాడి సాధించుకున్న రోజు మేడే అన్నారు.కానీ నేడు కేంద్రం మళ్ళీ 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పని గంటలు పెంపు విధానానికి తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు.ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల మెడకు ఉరి తాడును బిగిస్తున్నది అన్నారు.కేంద్రం తెచ్చిన విధానాల అన్ని రాష్ట్రాల కంటే ముందుగా మేము అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అన్నింటికి ముందు ఉంటూ కేంద్రాన్ని బలపరుస్తున్నది అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నారు అన్నారు.దేశాన్ని గుజరాతీలకు అమ్మేస్తున్నారు అన్నారు.కార్మికుల హక్కుల పరిసరక్షణ కోసం కార్మికలోకం ఐక్యంగా ముందుకు సాగి పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు.ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాప్,జలీల్, బాలు, పెంచలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం మద్యపానం హానికరం



**సిద్ధవటం మే 1 ప్రభాతవార్త**
సిద్ధవటం మండలం పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తక్కోలు గ్రామ పరిధిలో వైద్యాధికారిణి పి రంగలక్ష్మీ మృ, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని 60 సం వత్సరములు పైబడిన వారికి రక్తపోటు మధుమేహం ధూమపానం మద్యపానం ఆకు ఒక్క పొడి, రెండు వారాల మించి దగ్గుఉన్నవారు బరువు తక్కువ గలవారు వీరందరికీ హ్యాండ్ ఎక్సరే తీయడం తీయడమైన ఇందులో భాగంగా గర్భవతులకు పై ఆరోగ్య సమస్యలు ఉన్నవా రందరికీ హెచ్ఐవి పరీక్షలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ మృనరసమ్మ సూపర్వైజర్ మోలాలి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఏఎన్ఎమ్స్ ఉమామహేశ్వరి అరుణ ఆశ ఆరోగ్యమ్మ కృష్ణవేణి ఎస్ఎల్‌టిఎస్ శ్రీధర్ ధనుంజయ్ పిపిఎం శంకర్ ఐసిటిసి సిబ్బంది ఇమ్రాన్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# నిషేధిత పత్తి విత్తనాల విక్రయం నేరం

**గుంటూరు కమిషనర్ ఏ.డి.ఏ బాల భాస్కర్,**



**మైదుకూరు, మే 01, ప్రభాతవార్త:**
నిషేధిత పత్తి విత్తనాలు విక్రయించడం నేరమని, కలుపు మందులు తట్టుకునే పత్తి విత్తనాలకు రాష్ట్రంలో అనుమతి లేదని, అటువంటి పత్తి విత్తనాలు విక్రయించడం చట్టరీత్యా నేరమని గుంటూరు కమిషనర్ కార్యాలయ ఏ.డి.ఏ బాల భాస్కర్, వ్యవసాయ అధికారి సురేసన్ తెలిపారు. శుక్రవారం మైదుకూరు పట్టణంలోని పత్తి విత్తనాలు విక్రయించే విత్తన దుకాణాలను తనిఖీ చేసి, దుకాణాల్లో నిల్వ ఉంచిన పత్తి విత్తనాలను సేకరించి వాటిలో కలుపు మందులు ఉన్నాయో లేదో అని టెస్టింగ్ కిట్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. తనిఖీలలో డీలర్ల దగ్గర నిషేధిత పత్తి విత్తనాలు లభించలేదని తెలిపారు. రైతులకు తప్పనిసరిగా విత్తన కొనుగోలు రశీదు ఇవ్వాలని తెలిపారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి ఈ.బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డీలర్లు గుర్తింపు పొందిన డిస్ట్రిబ్యూటర్ల దగ్గర నుంచి మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు టెక్నికల్ వ్యవసాయ అధికారి సంతోషిని, తదితరులు పాల్గొన్నారు.

**ENDOWMENTS DEPARTMENT**
**SRI KODANDA RAMA SWAMY TEMPLE**
**Bhogyampalli (V), Rayachoty (M), Annamayya District**
**e-Procurement Tender**
NIT.NO.P/COE/498/2026 Dt:03-03-2026
e-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
-Trustee

# అల్యూమినియం స్టీల్, గ్లాస్ ఐరన్ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




ప్రొద్దుటూరు మే 01, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణ అల్యూమినియం గ్లాస్ ఐరన్ అండ్ స్టీల్ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి రాజీవ్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ అనంతరం రాజీవ్ సర్కిల్ నుండి మైదుకూరు రోడ్డు మీదుగా నజీరుల్లా షా కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షేక్ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ వి.ఎస్.ముక్తియార్ మాట్లాడుతూ ఏఐజీ అండ్ స్టీల్ అసోసియేషన్ పేరుతో నాలుగు రంగాల కార్మికులు ఏకత్రాటి పైకి రావడం సంతోషకరమన్నారు. అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా వుండి సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు, ప్రభుత్వం అందించే సదుపాయాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మాట్లాడుతూ గతంలో చికాగో లో 14 నుండి 16 గంటల పాటు కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకునే వారని, ఈ నేపథ్యంలో వారు 8 గంటల పని దినాల కోసం పోరాడి విజయం సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఖలీల్, టిడిపి నాయకులు షఫీ అహ్మద్, షబ్బీర్ అహ్మద్, ఏఐజీ అండ్ స్టీల్ అసోసియేషన్ అధ్యక్షులు దస్తగిరి, గౌరవాధ్యక్షులు మహమ్మద్ రఫీ పఠాన్, ఉపాధ్యక్షులు కురువేటి ఉదయ్ కుమార్, షేక్ వలి భాష, కార్యదర్శి మాలేపాటి వెంకట శ్రీహరి, సహాయ కార్యదర్శి షేక్ షామీర్, కోశాధికారి పఠాన్ ఫర్హాద్ అహ్మద్ మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# రైతులకు చెరువులో మట్టి ఉచితం

నందలూరు, మే 1 ప్రభాతవార్త :

జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా మండల రైతులకు చెరువుల మట్టిని ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్ తెలిపారు. రైతులు అవసరమున్నచో ప్రభుత్వం సూచించిన చెరువుల నుంచి మట్టిని తమ సొంత రవాణా ఖర్చుతో పొలాలకు తీసుకెళ్లవచ్చని చెప్పారు. ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్ పరుసురామయ్యను సంప్రదించి, చెరువు మట్టి ఉన్న గ్రామ పంచాయతీ, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీర్ అసిస్టెంట్ ద్వారా ధృవీకరణ పొందిన తరువాత ఎంపీడీవోకు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఎంపీడీవో అనుమతితోనే సూచించిన చెరువుల్లో, నిర్ణయించిన పరిమాణంలో, పేర్కొన్న ప్రదేశంలో మాత్రమే మట్టిని తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పెన్షన్‌ల పంపిణీ



నందలూరు, మే 1 ప్రభాతవార్త:

నందలూరు మండలంలోని నందలూరు గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అగ్రికల్చర్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎదుద్ల విజయసాగర్ పాల్గొని పెన్షన్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రతి నెల ఒకటో తేదీన సమయానికి పెన్షన్‌లు అందించడం ద్వారా నిరుపేదల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, నందలూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా సుబ్రహ్మణ్యం, మోడ పోతుల రాము, గంధం శెట్టి గంగాధర్, గుండు సురేష్, జయచంద్ర రెడ్డి, వీఆర్వో, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల, బాలలపై నేరాల నివారణకే కమ్యూనిటీ పోలీసింగ్

## ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే




రాజంపేట, మే1 ప్రభాతవార్త:

మహిళలు, బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కమ్యూనిటీ పోలీసింగ్ - క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ అంశంపై అన్నమాచార్య యూనివర్సిటీలో శుక్రవారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో పెరుగుతున్న నేరాలపై చైతన్యం కల్పించడం, ముఖ్యంగా యువతిలో భద్రతా అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎస్పీ మనోజ్ రమణాథన్ హెగ్డే మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాల స్వరూపం, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విశదీకరించారు. మన్నూరు సీఐ లింగప్ప, మహిళా పోలీస్ కడప ఎస్ఐ సి. శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది టి. శ్రీనివాస్ ధీరజ్, రాజంపేట న్యాయవాది కె. సుప్రజ, నందలూరు న్యాయవాది ఎస్. శివ దర్శిని పాల్గొన్నారు. యూనివర్సిటీ తరఫున ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ, డా. వి. మోనేశ్వరి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమానికి మహిళా విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు అర్బన్ ,మే 1, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్. వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మన్నూర్ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ నగదును అందజేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ పెట్టుబడులు తీసుకువస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లి టమాటో మార్కెట్ యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



మదనపల్లి మే 1 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అతిపెద్ద టమోటో మార్కెట్ మదనపల్లి టమోటో మార్కెట్ యార్డ్ నిర్వహణ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా అధికారులతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే షాజహాన్ భాషా తీసుకెళ్లి మార్కెట్ యాడ్ ను వేరే ప్రాంతానికి తరలించేందుకు ఒప్పించడం జరిగింది ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ పాలకవర్గము మార్కెట్ యార్డ్ అధికారులను వెంట తీసుకొని వెంకటప్పకోట సచివాలయ సమీపంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. వెంటనే సర్వే చేసి నలభై ఎకరాల నుంచి 50 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని సేకరించి ఉన్నతాధికారుల అనుమతులకు పంపాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా మండల సర్వే సుబ్రహ్మణ్యం కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ప్రస్తుతం నీరు గట్టు వారి పల్లిలో ఉన్న టమోటో మార్కెట్ యాడ్ వలన ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వెంటాడుతుందని స్థలం సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల సౌకర్యార్థం 40 ఎకరాలు స్థలాన్ని సేకరించి మార్కెట్ ను ఇక్కడికి తరలించడం జరుగుతుందని అన్నారు. స్థల పరిశీలన అనంతరం ఉన్నతాధికారుల అనుమతుల కోసం పంపించి త్వరగా కొత్త మార్కెట్ యాడ్ పనులను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున బాబు, పనికర్ రెడ్డి, ఎస్సార్ షంషేర్, నాదెల్ల శివప్రసాద్, బాబు నాయుడు, కమలామరి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్లు నరసింహులు చల్లా, శ్యామలమ్మ, శంకర్ నాయుడు, మున్నా , డాన్స్ రెడ్డి, తెలుగుదేశం నేతలు నాగయ్య, జయరాం యాదవ్, సెక్రటరీ జగదీష్, మార్కెట్ కమిటీ సెక్రటరీ పాల్గొన్నారు

# ప్లాట్ల రిజిస్ట్రేషన్ విషయంలో అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు మే 01 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని బొల్లవరం మున్సిపల్ ప్లాట్ లో రిజిస్ట్రేషన్ విషయంలో మున్సిపల్ కమిషనర్ అవినీతికి పాల్పడుతున్నారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఇస్లాంపురం వీధిలోని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజామోహిద్దీన్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లవరం మున్సిపల్ ప్లాట్లను వేలం పాట ద్వారా దక్కించుకున్న దాదాపు 10 మంది లబ్ధిదారులు వేలంలో కొంత సొమ్ము చెల్లించి, మిగిలినది చెల్లించకుండా జాప్యం చేసిన కారణంగా మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి వారికి మిగిలిన మొత్తం చెల్లించాలని నోటీసు పంపడంతో వారు వడ్డీ మినహాయింపు చేస్తే చెల్లిస్తామని తెలపగా, కోర్టును ఆశ్రయించగా, కోర్టు వడ్డీతో సహా చెల్లించాలని తీర్పు ఇచ్చిందని వివరించారు. కాగా వారు కోర్టు తీర్పు ప్రకారం డబ్బు చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయించాలని కోరగా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి మాత్రం ఒక్కో ప్లాటుకు దాదాపు 4 లక్షల రూపాయలు ఇస్తే చేస్తానని తెలిపారని, లబ్ధిదారులు మూడున్నర లక్షలు ఇస్తామన్నా ఆయన వినకపోగా చాలవరకు లబ్ధిదారులు ఆయనకు డబ్బు అప్పగించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయంలోనే వుండే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఉద్యోగులు 5 10 నిమిషాలు విధులకు ఆలస్యంగా వస్తేనే గైర్హాజరు నమోదు చేసే ఎమ్మెల్యే కమిషనర్ ఇంతచేస్తున్నా తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లో న్యాయంగా పని చేసిన కాంట్రాక్టర్లపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి, బిల్లులు రాకుండ చేసిన ఎమ్మెల్యే, ఇంత అవినీతికి పాల్పడిన కమిషనర్ పై ఎందుకు విజిలెన్స్ ఎంక్వైరీ వేయించరని ప్రశ్నించారు. ఈ విషయమై తాము ఎంపి, మాజీ ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ ఛైర్మన్ లెటర్ హెడ్ ల ద్వారా సిడిఎంఏ కు ఫిర్యాదు చేయనున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కసిరెడ్డి మహేశ్వర రెడ్డి, యువ నాయకులు మోడం సందీప్ పాల్గొన్నారు.

# నిదురపో స్వామీ నిదురపో...!



చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త

స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి ప్రథమ శయనోత్సవం నిర్వహించారు. ఉదయాన్నే అభిషేక ప్రియుడిక ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాత్రి శయనోత్సవం జరిగిన తీరు భక్తులను అలరించింది. ఈ కార్యక్రమానికి జమీందారు వంశీయులు ఎస్.రాజేంద్ర రాయల్, రాజా రమేష్‌రాయల్, బసవరాజరాయల్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు.

# మెకానిక్ ఇంట్లో వికసించిన విద్యాకుసుమం



కలికిరి, మే 1, ప్రభాతవార్త :

కలికిరి పంచాయతీ రాజువారిపల్లి గ్రామంలో ఉన్న మెకానిక్ ఎస్.రఫీ ఇంట్లో విద్యా కుసుమం వికసించింది. ఎస్.రఫీ మెకానిక్‌గా పనులు చేస్తూ తమ కుటుంబం జీవనం కొనసాగిస్తున్నారు. ఆయన సతీమణి సత్తాజ్‌జీ బేగం గృహిణి. రఫీ మెకానిక్‌గా పనులు చేస్తూ తమ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినప్పటికీ అంకిత భావం, పట్టుదల సోపానాలుగా భావించి రఫీ కుమార్తె సీఎం సహిస్తా భాను కష్టపడి చదివి ఇటీవల జరిగిన 10 పరీక్షా ఫలితాల్లో 600/578 మార్కులు సాధించింది. తల్లిదండ్రుల కష్టాలు తెలుసుకున్న సీఎం సహిస్తా భాను కష్టపడి చదివింది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల చొరవతో అత్యధిక మార్కులు సాధించడం సంతోషంగా ఉందని పలువురు అభినందించారు. రాజువారిపల్లె గ్రామానికి చెందదిన సహిస్తాభానును కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు కూడా అభినందించారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త విద్యార్థినిని పలకరించగా తన తండ్రి కష్టం చూసి పట్టుదలగా చదవడంతోనే తనకు అత్యధిక మార్కులు వచ్చాయని విద్యార్థి తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థుల అద్భుత ఫలితాలు




వేంపల్లి,మే 01 ప్రభాతవార్త

స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ పరీక్షల్లో జూటూరి రజిత - 591 మార్కులు, జి.లక్ష్మీ మహిదర్ - 590 మార్కులు, జి.తేజ వర్ధన్- 584 మార్కులు, కే. రెడ్డి శ్రీకర్ - 584 మార్కులు, కె. షైనీ రోశని - 583 మార్కులు, పి. గంగా లక్ష్మీ నందిని - 580 మార్కులు, మహ మ్మద్ షోహెబ్ - 580 మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మా ట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం మరియు తల్లిదం డ్రుల సహకారంతో ఈ అద్భుత విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. పాఠశాల కరస్పాం డెంట్, మేనేజింగ్ డైరెక్టర్‌లు బి. చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల విజయంపై హర్షం

# వైభవంగా రేణుక ఎల్లమ్మ ఊరేగింపు

## గ్రామ పెద్దలకు పలు సూచనలు అందించిన సీఐ వెంకటేశ్వర్లు



సిద్ధవటం ఏప్రిల్ 1ప్రభాతవార్త:

జగజ్జనని రేణుక ఎల్లమాంబ తిరుణాల మహోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భాజా భజంత్రీల మధ్య కోలాహలంగా అమ్మవారి ఊరేగింపు వైభోవ హితంగా జరిగింది ఊరేగింపు తిలకరించడానికి చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున చేరుకోవడంతో మాచుపల్లి గ్రామం జనంతో నిండిపోయింది అమ్మవారి తిరుణాల భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గ్రామ పెద్దలు మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ రామిరెడ్డి నరసింహారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బాల్ రెడ్డికు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల ఎస్సై పోకల హారిక, పోలీసులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో కలికిరి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయభేరి




కలికిరి, మే 1, ప్రభాతవార్త :

ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కలికిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అధిక మార్కులు సాధించి విజయభేరి మోగించారు. పాఠశాల నుంచి 76 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో 22 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు రావడం జరిగింది. పాఠశాల నుంచి పది పరీక్షలు రాసిన విద్యార్థినిలు హర్షితకు 600 మార్కులకు 580 మార్కులు, సాహిస్త బానుకు 578 మార్కులు, ఎస్.సాహిస్తాబాను 577 మార్కులు వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.జయమ్మ తెలిపారు. 7 మంది విద్యార్థినిలకు మ్యాథమేటిక్స్‌లో 100/100 రావడం విశేషం. దీంతో మండలంలోని ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మేథమాటిక్స్ ఉపాధ్యాయురాలైన రజిత, ఎం.దీపలను అభినందించడం జరిగింది. మండలంలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా కలికిరి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో ప్రధానోపాధ్యాయురాలుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ సీనియర్ నేత



కలికిరి, మే 1, ప్రభాతవార్త :

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని మహల్ క్రాస్ మహల్ రాజుపల్లి గ్రామంలో శుక్రవారం తెదేపా సీనియర్ నేత చిన్నరెడ్డివారి మదనమోహన్‌రెడ్డి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మంగమ్మ, సర్వేయర్ సుఫియాన్, డిజిటల్ అసిస్టెంట్ మహేష్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలి



వేంపల్లి మే01 ప్రభాత వార్త

కార్మికుల హక్కుల కోసం ప్రతి కార్మికుడు పోరాటం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కార్మిక జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ప్రతి ఎడాది మే 1న జరుపు కొంటారని చెప్పారు. కార్మికుల హక్కులు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు, విజయాలు గుర్తుగా మే డే నే జరుపుకొంటున్నట్లు తెలిపారు. 1886లో అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం జరిగిన ఉద్యమానికి పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాలా బాలాజీ మండల అధ్యక్షులు దస్తగిరి మండల ఉపాధ్యక్షుడు బుచ్చిబాబు మండల సహాయ కార్యదర్శి చలపతి మండల కార్యవర్గ సభ్యుడు బాబా ఫక్రుద్దీన్ సుబ్బారావు వెంకటేష్ శ్రీను చిన్నోడు రామాంజనేయులు శివ పాల్గొని విజయవంతం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన తులసి రెడ్డి



వేంపల్లి:మే 01, ప్రభాతవార్త:

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు వేంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన శాంతి కుమారి,కుమార్ అను పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ కార్మికుని స్వేదం వెలకట్టలేనిది అన్నారు. మానవ నాగరికత ప్రస్థానం అంతా కార్మికుల కష్టంతోనే జరిగింది అన్నారు. పారిశుధ్య కార్మికులు చేసే సేవ తల్లి చేసే సేవ కంటే ఎక్కువ అన్నారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, వేమారాజ, బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో గాలివాన బీభత్సంతో విద్యుత్ అంతరాయం

## శరవేగంగా స్పందించిన విద్యుత్ ఉద్యోగులు



తంబళ్లపల్లె మే 1. ప్రభాతవార్త :

తంబళ్లపల్లి మండలంలో గురువారం సాయంత్రం నుండి గాలి వాన బీభత్సం సృష్టించి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి ఇన్సులేటర్లు దెబ్బతిని విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అంతరాయాన్ని ముందస్తుగా గుర్తించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి విద్యుత్ శాఖ ఏ ఈ సురేంద్ర తన సిబ్బందితో విద్యుత్ అంతరాయం, ఎక్కడ సమస్యలు ఏర్పడ్డాయి గుర్తించి హుటాహుటిన నివారణ చర్యలు చేపట్టారు. గురం కొండ సబ్ స్టేషన్ నుండి తంబళ్లపల్లె మండలానికి సరఫరా జరిగే విద్యుత్ లైన్ లో నాలుగు ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి, అదేవిధంగా పంచాలమర్రి వద్ద 11 కేవీ విద్యుత్ స్తంభం ఈదురు గాలులకు విరిగిపడి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విద్యుత్ మరమతుల్లో భాగంగా విద్యుత్తు శాఖ లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్ శంకర్, జేఎల్ఎం ప్రసాద్, అమీద్, ఏఎల్ఎంలు అనంత్, శ్రీకాంత్, ఇంతియాజ్, శేషు, నాగేంద్ర, ఖాద్రి, సురేష్, డ్యూటీ ఆపరేటర్లు భాస్కర్, రాజశేఖర్, మధు లు గుర్రంకొండ సబ్ స్టేషన్ నుండి కన్నెమడుగు, గోపిదిన్నె సబ్ స్టేషన్ ల వరకు శుక్రవారం విద్యుత్ మరమ్మత్తు పనులు శరవేగంగా నిర్వహించి పనులు పూర్తి చేయడంతో విద్యుత్ సరఫరా కొనసాగడానికి సులభతరమైంది.

# క్షయ రహిత సమాజమే లక్ష్యం

## వైద్యులు చంద్రశేఖర్ నాయక్



పీలేరు మే 1 ప్రభాతవార్త:

వ్యక్తిలోని టిబి వ్యాధి లక్షణాలు కనుగొనే అధునాతన హెచ్ హెచ్ ఎక్స్‌రే విధానాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఫలితంగా 2030 నాటికి టిబి అంతం సాధ్యమని ,పిహెచ్‌సి తలుపుల వైద్యాధికారులు చంద్రశేఖర్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. టిబి ముక్తభారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో 143 మందికి ఎక్స్‌రే లు తీయడం జరిగిందని డాక్టర్ తెలియజేశారు. మనందరి ఆరోగ్య భద్రతకై 18 సంవత్సరాలు వయస్సు దాటిన అందరు ఛాతి ఎక్స్‌రే" తీసుకొని, టిబి నిర్ధారణ తదుపరి.. వ్యాధిని నిర్మూలిద్దాం,ఇది మన గ్రామంలోనే మనకోసం ప్రభుత్వం కల్పించిన ఓ.. టిబి నిర్మూలన ముందస్తు చర్యలని చంద్రశేఖర్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పి.హెచ్ యన్ కుసుమ, పీలేరు టిబి యూనిట్ పర్యవేక్షకులు మోహన్, పవన్, ఏయన్‌యం భార్గవి, లక్ష్మీ ్మ, సిహెచ్‌ఓలు, చంద్రకళ, నాగముత్యం, సౌజన్య, అయేషా, ఎక్స్‌రే టెక్నీ షియన్ రిహానా,ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## 2,9 జరగాల్సిన డిగ్రీ పరీక్షలు వాయిదా

వైవీయూ, మే 01, ప్రభాతవార్త:

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఈ నెల 2,9 తేదీలలో జరగాల్సిన డిగ్రీ (బిఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బి బిఏ, ఒకేషనల్, 2,3,4,5 సెమిస్టర్ల రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు వాయిదా వేసినట్లు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కెఎస్వి కృష్ణారావు తెలిపారు. కొన్ని రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలు ఉన్న దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 2వ తేదీన జరగాల్సిన పరీక్ష 19వ తేదీన, 9వ తేదీన జరగాల్సిన పరీక్ష 20వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు గమనించాలని సూచించారు.

# ఇద్దరి మధ్య ఘర్షణ : కారు దగ్ధం



చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త

ఇద్దరు వ్యక్తులు ఘర్షణకు పాల్పడి కారు దగ్ధమైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని పెద్దయల్లకుంట్ల పంచాయతీ చిప్పిలివారిపల్లికి చెందిన హరినాథ్ అదే గ్రామానికి చెందిన మునిరాజును గురువారం రాత్రి గ్రామం వెలుపలకు రమ్మని ఫోన్‌ద్వారా పిలవడంతోపాటు దుర్భాషలాడినట్లు మునిరాజ తెలిపాడు. దీంతో హరినాథ్ ఉన్నచోటకు వెళ్ళగా అప్పటికే మద్యం సేవించిన అతను తనపై అనవసరంగా గొడవకు దిగాడనీ, ఇంట్లో వారిపేరుపెట్టి దుర్భాషలాడటంతో ఇరువురం పరస్పరం దాడికి పాల్పడినట్లు తెలిపాడు. అనంతరం హరినాథ్‌కు గాయాలయ్యాయని స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొన్నాడు. ఈ ఉదంతం ఇలా వుండగా గ్రామంలో మునిరాజ ఇంటికి సమీపంలోని రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన కెఎ05 ఎంకె 5791నంబరు కారుకు పెట్రోల్ పోసి నిప్పంటించారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను అదుపు చేసారు. కారు పూర్తిగా కాలి బూడిదైంది. పుంగనూరు రూరల్ సిఐ సాయి ప్రసాద్ సంఘటనా స్థలాన్ని చేరుకొని దగ్ధమైన కారును పరిశీలించారు. గ్రామంలో వున్న అనుమానితులను విచారిస్తున్నారు. కాగా మునిరాజ చౌడేపల్లిలో హోంగార్డుగా పనిచేస్తున్నాడు.

# బావిలో పడి వివాహిత మృతి



చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త

వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మృతురాలి అమ్మ ప్రభావతి కథనం మేరకు...బైరెడ్డిపల్లి మండలం బాపలనత్తంకు చెందిన సోమశేఖర్ కుమార్తె గౌతమి అనే సజాత(27)కు మండలంలోని పంచాయతీ కేంద్రం వెంగళపల్లి సుధాకర్‌తో 5యేళ్ళ క్రితం వివాహమైంది. సుధాకర్ విద్యా వాలంటీర్‌గా వుంటూ కుటుంబాన్ని వ్యవసాయం చేసుకొని పోషించుకొనే వాడు. ఈ క్రమంలో శుక్రవారం పెద్దకొండామర్రి చెరువు వద్దగల వ్యసాయ పొలంలో ఇద్దరు పనులు చేసుకొంటున్నారు. గౌతమికి దాహం వేయడంతో దగ్గర్లోని వ్యవసాయ బావిలోకి వెళ్ళింది. అక్కడ నీరు తాగుతూ ప్రమాదవశాత్తు బావిలో పడింది. భార్య ఎంతకూ రాకపోవడంతో సుధాకర్ బావి వద్దకు వెళ్ళి చూడగా కనిపించక పోవడంతో గట్టిగా కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు బావిలో చూడగా అప్పటికే గౌతమి మృతి చెందింది. దీంతో వెంగళపల్లి శోకసంద్రంలో మునిగింది.

## పోరాడితే పొయ్యేది...బానిస సంకెళ్ళే : కమ్యూనిస్టులు

చౌడేపల్లి, మే 1 ప్రభాతవార్త

" ప్రపంచ కార్మికులారా ఏకంకండి...పోరాడితే పొయ్యేదేమీ లేదు బానిస సంకెళ్ళు మాత్రమే "అన్న మహనుభావుల స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలని పలువురు కమ్యూనిస్టు, కార్మిక సోదరులన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బస్టాండులలో ఎర్రజెండానావిష్కరించారు. డప్పులు, బాణాసంచాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీల చెప్పు చేతల్లోనే కార్మికులు అణచబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అమెరికాలోని చికాగాలో ఉద్యమించిన కార్మికుల స్ఫూర్తిగా కార్మికుల సంక్షేమాన్ని కాలరాస్తున్న వారిపై కదంతొక్కి తమ హక్కులను తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు డాక్టర్ చంద్ర, కెవిపిఎస్ వాసు, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అగస్త్యేశ్వర స్వామి రథోత్సవం



ప్రొద్దుటూరు మే 01, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం నడిబొడ్డులో వెలిసిన సాక్షాత్తు అగస్త్య ముని ప్రతిష్ఠించిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి (శివాలయం) బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి మరియు పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ మూల విరాట్టులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారంగా ఉదయం 9:00 గంటల నుంచి ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, ధర్మకర్తల మండలి ఉభయదారులుగా ప్రత్యేకంగా అలంకరించిన రథం పై గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, ది ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, యువ టిడిపి నాయకులు, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు రసూల్ గౌస్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ వాయిద్యాలు, రాయలసీమ తప్పెట్లు, దేవతా మూర్తుల వేషధారులు, కాంతార నృత్య ప్రదర్శన, పులి వేషధారులు, వెదురు బొంగు మనిషి వేషధారులు ప్రత్యేకంగా చూపరులను అలరించాయి. కాగా పట్టణ పురవీధులలో సాగిన ఈ రథోత్సవంలో ప్రజలు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి మొక్కుకున్నారు. కాగా ఈ రథోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

# అకాల గాలివానకు అన్నదాత విలవిల

### పులివెందుల, లింగాల మండలాల్లో భారీగా నేలకొరిగిన అరటి తోటలు
### వేల ఎకరాల్లో రూ.11 కోట్ల నష్టం అంచనా, తక్షణ పరిహారం కోరుతున్న రైతులు



పులివెందుల, మే 1 ,ప్రభాత వార్త :

అకాల గాలి వర్షాలు అన్నదాతను మరోసారి తీవ్రంగా దెబ్బతీశాయి. పులివెందుల నియోజకవర్గ పరిధిలో గురువారం రాత్రి వీచిన బలమైన గాలులకు అరటి పంటలు భారీగా నేలకొరిగాయి. ముఖ్యంగా పులివెందుల, లింగాల మండలాల్లో వేల ఎకరాల్లో సాగుచేసిన అరటి తోటలు పూర్తిగా నాశనమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ.11 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే కనీస మద్దతు ధర లేక పంటను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇది మరొక పెద్ద దెబ్బగా మారింది. రెండో గెల సమయంలో అయినా పరిస్థితులు మెరుగవుతాయని ఆశించిన రైతులకు ఈ గాలివాన రూపంలో నిరాశ ఎదురైంది.పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లె, ఈ.కొత్తపల్లి, కనంపల్లె, మొట్నూతల పల్లె, నల్లగొండువారి పల్లె, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో సుమారు 520 ఎకరాల్లో అరటి తోటలు నేలమట్టమయ్యాయి. అలాగే లింగాల మండలంలోని గుణకనపల్లి, రామట్లపల్లి, చిన్నకుడాల, మురారిచింతల గ్రామాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో 695 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు.ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులకు కోతకు సిద్ధంగా ఉన్న అరటి చెట్లు నేలకూలిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగులో పెట్టిన పెట్టుబడులు తిరిగి రాకపోవడం, అప్పులు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రాథమిక నివేదికలు సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి పంపించి, రైతులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక బాధిత రైతులు మాత్రం తక్షణమే నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంట ఇలా కళ్లముందే నాశనం కావడం చాలా బాధాకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలి" అని రైతులు వాపోతున్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రితేష్ రెడ్డి



బద్వేలు, మే 1, ప్రభాత వార్త

బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలం సంచర్ల పంచాయతీ నాగలకుంట గ్రామంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్య క్రమంలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థిక సవాళ్ల ఉన్నప్పటికీ పెన్షన్ల విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదన్నారు. ప్రతి నెలా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్ అందజేస్తూ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంటోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎంపీడీవో, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, వైస్ చైర్మన్ బస్ రెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కలూరి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండ రామకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ కల్వకురి రమణ, నాయకులు వెంకట్రామిరెడ్డి, పట్టాభి రెడ్డి, మర్కారెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రోహిత్ రెడ్డి, పోలిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి బ్రహ్మయ్య, రామయ్య, తిరుపతయ్య, జనసేన నాయకుడు గంధం చెట్టి చంద్రహాస్, మైనార్టీ నాయకుడు షేక్ ఇమ్రాన్, పుల్లపు నాయుడు తదితరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 68వ ఉరుసు మహోత్సవంలో మంత్రి ప్రత్యేక ప్రార్థనలు



రాయచోటి మే 1 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్ బండ్లపెంటలోని దివానే సాహెబ్ దర్గాలో నిర్వహించిన 68వ ఉరుసు మహోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం మరియు అభివృద్ధి కోసం ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అన్ని మతాల మధ్య సామరస్యం , ఐక్యత పెంపొందించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## పులివెందులను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

### తాగునీటి సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు
### మౌలిక వసతుల అభివృద్ధికి రూ.10 కోట్లు




పులివెందుల, మే 1 , ప్రభాత వార్త :

పులివెందులను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని తెలుగుదేశం పార్టీ నాయకుడు బీటెక్ రవి తెలిపారు. శుక్రవారం పట్టణంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేదలు, వృద్ధులకు ప్రతి నెల ఒకటో తేదీ పింఛన్ పండుగలా మారిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచామని చెప్పారు.ఒకటో తేదీ సెలవు దినం అయినప్పటికీ ముందుగానే లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ సొమ్ము అందిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.పులివెందుల నియోజకవర్గం నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్నప్పటికీ, ఇంకా తాగునీటి సమస్యలు కొనసాగడం బాధాకరమన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కల్పించే కార్యక్రమాన్ని మరో 15 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్తో కలిసి శంకుస్థాపన చేసే అవకాశం ఉందని చెప్పారు.మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు, రోడ్ల మరమ్మతుల కోసం రూ.10 కోట్ల జనరల్ ఫండ్స్ విడుదల చేసి యుద్ధ ప్రతిపాదికన పనులు చేపడతామని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటల్లోనే ఫిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పులివెందు లను శుభ్రంగా, అందంగా తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యమని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎంలో కేజీసెట్2కె26 పరీక్షలు



కడప, మే 01, ప్రభాతవార్త

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కేజీ సెట్ 2కె26 అవగాహన పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 1000 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.ఎన్. ప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 2,3 తేదీల్లో కూడా పరీక్షలు ఉంటాయని చెప్పారు. ఎవరైనా కేజీసెట్ 2కె26కు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు ఉంటే, వారు స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా పరీక్షలకు రావచ్చునని కన్వీనర్ అలగల హరికృష్ణ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో కల్పించిన వసతులు, వనరుల పట్ల తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. అలాగే కేజీ సెట్ 2కె26 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలను సందర్శించి పరీక్ష రాయడం పట్ల కళాశాల చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కళాశాలవైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కేజీ సెట్ ద్వారా ప్రతి సంవత్సరం విజయం సాధించిన వారికి ఉచిత విద్య, వసతి, ఈఏ పి సెట్ ద్వారా సాధించిన ర్యాంక్ ఆధారంగా అభ్యర్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. నాగేశ్వర ప్రసాద్, కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి. రత్నమ్మ, ఐక్యూ ఏసి డీన్ డాక్టర్ విజయ కిషోర్, కేజీసెట్ 2కె26 కన్వీనర్ అలగల హరికృష్ణ డీన్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ప్రతాప్ రెడ్డి, కేజీ సెట్ 2కె26 నిర్వాహక సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, టెక్నికల్ స్టాఫ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తజనంతో పోటెత్తిన వెయ్యినూతుల కోన



పెండ్లిమర్రి, మే 1, ప్రభాతవార్త :

మండలంలోని చిన్నదాసరిపల్లి సమీపంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం శుక్రవారం భక్త జనంతో పోటెత్తింది. అలాగే ఇతర ప్రాంతాలు, చుట్టుపక్కల జిల్లాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి స్వామి వారికి పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ పుత్తా వెయ్యి నూతుల కోన లక్ష్మీనరసింహ స్వామిని మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుత్తాను ఆలయ దర్మకర్త పిన్నిపాటి హరిప్రసాద్ పూలమాల, శాలువాతో సత్కరించారు. భారీగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ సమీపంలో భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సమీపంలో కోలాటాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**బండలాగుడు పోటీలు**

ఆలయ సమీపంలో వైభవంగా బండలాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు ప్రదానం చేశారు.

## పులివెందులలో అకాల వర్షం విరుచుకుపాటు - రైతులకు భారీ నష్టం

### ఆదుకోవాలంటూ కలెక్టర్‌ను కోరిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



పులివెందుల, మే 1 ,ప్రభాత వార్త :

పులివెందుల నియోజకవర్గంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా అరటి, మామిడి తోటలు పెద్ద ఎత్తున నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పండ్ల దిగుబడి కీలక దశలో ఉండగా వచ్చిన ఈ ప్రకృతి విపత్తు రైతులకు ఆర్థికంగా భారీ దెబ్బగా మారింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సభ్యులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ కి ఫోన్ ద్వారా విషయం తెలియజేశారు. పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తరఫున తక్షణ నష్టపరిహారం అందించాలని, హార్టికల్చర్ మరియు రెవిన్యూ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పంట నష్టం వివరాలను త్వరితగతిన సేకరించి, రైతులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ ఘటనతో పులివెందుల ప్రాంత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ సహాయంపై ఆశలు పెట్టుకున్నారు.

## శ్రీ నల్లవీర గంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవాలకు శ్రీకారం



పీలేరు,వాల్మీకిపురం, మే 1 :

స్థానిక ప్రాచీన శ్రీ నల్లవీరగంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవాలలో భాగంగా శుక్రవారం జాతరమహోత్సవాలకు సూచికంగా ధ్వజారోహణ, కళశస్థాపన కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి అమ్మవారికి జలాభిషేకం, క్షీరాభిషేకం తదితర కార్యక్రమాల అనంతరం తోమాలసేవ జరిపించారు. ఉదయం 10గంటలకు అర్చకులు రమేష్స్వామి, జనార్ధన్స్వాముల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త మొ(రంరెడ్డి రాంకుమార్ రెడ్డి అఖండ జ్యోతిని వెలిగించి జాతర మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. తదుపరి కలశస్థాపన, ధ్వజారోహణ, ఉలవ దేవర, అమ్మవారి జాగారము తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి నేడు శనివారం పాలపొంగు దేవర జాగారం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపింది ఆదివారం అమ్మవారి జాతర జరగనుంది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కోసూరి చంద్రమౌళి, తెదేపా సీనియర్ నాయకుడు కోసూరి రమేష్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రమణారెడ్డి, మురళీ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 91 శాతం పింఛన్లు పంపిణీ

దువ్వూరు, మే 01, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం 91 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలో 7063 పింఛన్లు ఉండగా, సుమారు 6300 పింఛన్లు పంపిణీ చేశామని మిగతా 750 పింఛన్లు శనివారం పంపిణీ చేస్తామని తెలిపారు. పింఛన్లు పంపిణీ చేయగా మిగిలిన డబ్బును ఆయా సచివాలయాల సిబ్బంది బ్యాంకులో జమ చేయాలని తెలిపారు.

## మండల టాపర్లుగా నిలిచిన విశ్వ భారతి పాఠశాల విద్యార్థులు



లక్కిరెడ్డిపల్లి: మే 1 ,ప్రభాతవార్త

2026 వ సంవత్సరం10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలను విశ్వ భారతి పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల మొదటి స్థానం జె.గోవర్ధన్ 588 మార్కులు, మండల ద్వితీయ స్థానం సి.వీణశ్రీ 579 మార్కులు, తృతీయ స్థానం ఆర్. రోహిత 576 మార్కులు సాధించడం పట్ల పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య, కరస్పాండెంట్ కే.రఘునాథరాజు లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విశ్వభారతి పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన 36 సంవత్సరాల నుంచి 33 సంవత్సరాలు మండల స్థానాన్ని కైవసం చేసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతీ సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు ప్రతిభ అవార్డులు, ఐఐఐటి సీట్లు, చెకుముకి టాలెంట్ టెస్టులు లాంటి పోటీ పరీక్షలలో విశ్వభారతి పాఠశాల మొదటి స్థానంలో నిలవడం ఎంతో గొప్ప విషయమన్నారు. నలంద పాఠశాల విద్యార్థులు 575 మార్కులు, మోడల్ పాఠశాల విద్యార్థులు 563 మార్కులు, మనీషా విద్యానికేతన్ విద్యార్థులు 559 మార్కులు, కస్తూర్బా విద్యార్థులు 552 మార్కులు, సాధించారని మొత్తం మండల 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో 1 చక్రేనాయక్ తెలిపారు

## నందిపల్లె గంగమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ

### శ్వేత అంబులెన్స్ యజమాని సుబ్బయ్య యాదవ్ సేవా తత్పరత



బద్వేల్ అర్బన్ మే 01 ప్రభాతవార్త :

బద్వేల్ సమీపంలోని నందిపల్లె గంగమ్మ దేవాలయం వద్ద శ్వేత అంబులెన్స్ యజమాని సుబ్బయ్య యాదవ్ కుటుంబ సభ్యులు ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గంగమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. శ్వేత అంబులెన్స్ ద్వారా సుబ్బయ్య యాదవ్ అందిస్తున్న సేవలు కొనియాడదగ్గవి. నిత్యం ఎక్కడ ప్రమాదం జరిగినా వెనుకాడకుండా, ఆపదలో ఉన్న వారిని తన అంబులెన్స్ ద్వారా ఉచితంగా ఆసుపత్రికి తరలించి ఎందరో ప్రాణాలను కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. అటు సామాజిక సేవలోనే కాకుండా, ఇటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుబ్బయ్య యాదవ్ కుటుంబ సభ్యులు చేస్తున్న ఈ నిరంతర సేవలు అందరికీ ఆదర్శప్రాయమని పలువురు ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు పెద్దలు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు

## మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సన్మానం




బద్వేల్ అర్బన్, మే 1, ప్రభాతవార్త:

బద్వేల్ పురపాలక సంఘం కార్యాలయంలో మే డే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వై. సారిత, మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీఎస్ఆర్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్మికులను వారి సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించారు. పట్టణ పరిశుభ్రత, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర విశేషమని అధికారులు ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా కార్మికులకు లేబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి సారిత కార్మికుల హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన చట్టాలను వివరించారు. అలాగే, సెలవు దినాల్లోనూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ నిరంతరం సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల అంకితభావాన్ని ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం పరిశుభ్రత కార్మికులు కూడా అధికారులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## జీవనోపాధి కోసం గ్రామ మహిళలకు ప్రభుత్వం చేయూత



నిమ్మనపల్లి మే 1 ప్రభాతవార్త

జీవనోపాధి కోసం గ్రామ ద్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని జిల్లా వెలుగు పీడీ నాగేశ్వరరావు అన్నారు మే 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండలంలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పింఛన్దారులతో ముఖాముఖి మాట్లాడారు అనంతరం వెలుగు కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏపిఎం మురళి సీసీలు శాంతమ్మ ఈశ్వర్ రెడ్డి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం శ్రీనివాసస్కూల్ ఎస్ఎస్సి ఫలితాలు

వేంపల్లి: మే 0 ప్రభాతవార్త

స్థానిక శ్రీనివాస హై స్కూల్ రాష్ట్ర స్థాయిలో వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల సరసన స గర్వంగా నిలిచింది. సర్వసాధారణమైన గ్రామీణ రైతు బిడ్డలు పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం సృష్టించీనట్లు కరెస్పాండంట్ కేశవులు తెలిపారు.. కే.వర్షిత 587,. వర్షిక 574, కే.పూజిత565, సి. నికిత 550, కే.చిన్నఓబయ్య547, సి.గౌతం520,ఏ.గణేష్ రెడ్డి504,ఎస్. తాహిరున్ 500 మార్కులు సాధించారు. ఇందుకు సహకరించిన తల్లితండ్రులకు,ఉపాధ్యాయులకు ధన్యవాదాలు.విద్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు

## 140వ మే డే జెండా ఆవిష్కరణ

### ఏఐటీయూసీ, డీహెచ్‌పీఎస్



పెండ్లిమర్రి, మే 1, ప్రభాతవార్త :

పెండ్లిమర్రి ప్రధాన సెంటర్లలో 140వ మే డే దినాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, వెంకటరామ్ పాల్గొన్ని ఏఐటీయూసీ మేడే జెండాను జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కల్ప, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కానగల మునెయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1886లో అమెరికాలో షికాగోలో కార్మికులు 8 గంటల పని దినంకోసం పెద్దఎత్తున పోరాటం చేసే సమయంలో అప్పటికే కార్మికులతో 12 గంటల నుంచి 15 గంటల వరకు పని చేయించుకునేవారు. ఆ పోరాటంలో జరిగిన హేమార్కెట్ ఘర్షణ స్మారకార్థం మే 1ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించారని ఆ నాటి నుంచి నేటి వరకు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులు వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులందరూ మేడేని పండగ వాతావరణంలో జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. మేడే కార్మికులకు తాము చేస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కాలని పనిచేసే చోట కనీస సౌకర్యాలు ఉండాలని గుర్తు చేశారు. ఇప్పుడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తక్షణమే 4వ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మేడే స్ఫూర్తితో భవిష్యత్తులో అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.

## మైనారిటీ టాపర్లకు సన్మానం



పీలేరు,వాల్మీకిపురం మే 1 ప్రభాతవార్త:

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండల ప్రథమ, ద్వితీయ టాపర్లుగా నిలిచిన మైనారిటీ విద్యార్థినులను శుక్రవారం మైనారిటీ నాయకులు సన్మానించారు. వాల్మీకిపురంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులను సాధించి టాపర్లుగా నిలిచిన పట్టణానికి చెందిన చాంద్ బాషా కుమార్తె షాహీన్ తాజ్, పఠాన్ బావా జాన్ కుమార్తె అఫ్సానాలను మైనారిటీ నాయకులు శాలువలతో సన్మానించారు. విద్యార్థినిలు షాహీన్ తాజ్588 మార్కులను, అఫ్సానా 576 మార్కులను సాధించి ప్రతిభను ప్రదర్శించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించి ఆశీర్వదించారు. టెన్త్ ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ విద్యార్థులు ఉన్నత శ్రేణి మార్కులను సాధించడం మైనారిటీ సామాజిక వర్గంలో ఒక విప్లవాత్మక మార్పు అని, మైనారిటీల అభ్యుదయానికి ఈ మార్పు నాంది అవుతుందన్నారు. మైనారిటీ విద్యార్థులు సివిల్ సర్వీసెస్, ఉన్నత స్థాయి విద్యను లక్ష్యంగా పెట్టుకొని పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది టెన్త్, ఇంటర్మీడియట్ లలో మైనారిటీ విద్యార్థులు ఉన్నత శ్రేణి మార్కులను సాధించి మైనారిటీ సామాజిక వర్గంలో సరికొత్త విప్లవాన్ని సాధించారన్నారు. విద్యార్థుల ఉన్నతికి దోహదపడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అహమ్మద్ బేగ్, అమీన్ పీర్, గొల్లపల్లి ముజీర్, మహమ్మద్ రఫీక్, విద్యార్థినుల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో 90 శాతం ఉత్తీర్ణత

దువ్వూరు, మే 01, ప్రభాతవార్త:

గురువారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో దువ్వూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 90శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి వెంకట రమణయ్య తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 454 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 408 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 46 మంది ఉత్తీర్ణత సాధించలేకపోయినట్లు తెలిపారు. మొత్తం మీద 90 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో 265 మంది పరీక్షలు రాయగా 228 మంది ఉత్తీర్ణత సాధించగా, 37 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 85 ఉత్తీర్ణత సాధించారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 5 శాతం ఉత్తీర్ణత ఎక్కువ సాధించినట్లు పేర్కొన్నారు. ఇక మార్కుల విషయానికి వస్తే పుల్లారెడ్డి పేటకు చెందిన శివ సంజీవ 562మార్కులతో అలాగే దువ్వూరు హైస్కూల్ కు చెందిన మీనాక్షి 557 మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో మార్కులు సాధించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో శంకరాచార్య హైస్కూల్ కు చెందిన హారిక 585 మార్కులు, రవీంద్ర కుమార్ 582 మార్కులు సాధించారు. అలాగే షిరిడి సాయి హైస్కూల్ కు చెందిన పఠాన్ లక్ష్మీఖాన్ 585 మార్కులు, కీర్తి 575 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది మొత్తం పైన 90 శాతం ఉత్తీర్ణత సాధించి గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించారని ఎంఈఓ తెలిపారు.